# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 11.9.2014.

రానున్న జపాన్ ఓపెన్, చైనా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్లలో కూడా విజయం సాధించాలని టెన్నిస్ స్టార్ సానియా మీర్జాను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు దీవించారు. యుఎస్ ఓపెన్ మిక్స్డ్ డబుల్ టైటిల్ గెలిచిన సానియాను సచివాలయంలో ముఖ్యమంత్రి సన్మానించారు. యుఎస్ ఓపెన్‌కు వెళ్లే ముందు టోర్నమెంట్ ఖర్చుల కోసం ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున కోటి రూపాయలు అందించారు. అందులో సానియా విజయం సాధించి వచ్చారు. ఇప్పుడు వచ్చే వారం నుండి సానియా టోక్యోలో జరిగే జపాన్ ఓపెన్‌లో, ఊహన్‌లో జరిగే చైనా ఓపెన్‌లో సానియా పాల్గొంటున్నారు. ఆ రెండు పోటీలల్లో కూడా విజయం సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున మరో కోటి రూపాయలను ఆమెకు అందించారు. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా తెలంగాణ కీర్తిని, హైదరాబాద్ బిడ్డగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచ వ్యాప్తంగా చాటాలని ముఖ్యమంత్రి కోరారు. భారత దేశంలో అత్యున్నత ర్యాంకు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణిగా కూడా సానియా నిలిచిందని, ఆస్ట్రేలియా, ఫ్రెంచ్, యుఎస్ ఓపెన్ పోటీలలో మూడు గ్రాండ్ స్లామ్‌లు సాధించిన క్రీడాకారిణిగా కూడా సానియా రికార్డు నెలకొల్పిందని ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహనికి సానియా మరో సారి కృతజ్ఞతలు తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం